క్లుప్తంగా

సమస్యలు పరిష్కరించాలని నిరాహార దీక్ష

భువనగిరిటౌన్ : పట్టణంలోని అర్బన్ కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్షను గురువారం సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ, భ డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం, ఈర్ల రాహుల్, ఎస్ కే రియాజ్, ఎండి సాజిద్, ఎండి సోహెల్, ఎండి నిహాల్, హరీష్ కుమార్, జావేద్, ఫయాజ్ పాల్గొన్నారు.

జాతీయ జెండాల వద్ద అంబేద్కర్ ఫొటోను పెట్టాలి

భువనగిరిటౌన్ : గణతంత్ర దినోత్సవం రోజున ఎగురవేసే జాతీయజెండాల వద్ద రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఏవో జగన్‌మోహన్‌ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ యాదవ్, మహేష్, శ్రీకాంత్, నర్సింగ్, నరేష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ తప్పనిసరి



మాట్లాడుతున్న కందుల శంకర్

ఆలేరురూరల్ : ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ల ప్రక్రియను వెంటనే చేపట్టాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి కందుల శంకర్, నాయకులు మోతె ఐలయ్య అన్నారు. గురువారం ఆలేరు పట్టణం గెస్ట్‌హౌజ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వచ్చే నెల 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న వేల గొంతుకలు- లక్ష డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 27న భువనగిరి పట్టణానికి మందకృష్ణ మాదిగ వస్తున్నందున మాదిగ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలన్నారు. కార్యక్రమంలో ఎమార్పీఎస్ జిల్లా నాయకులు తాటికాయల నరేందర్ మాదిగ, గుడెపు మధు, ఎర్ర సూర్య, మహేందర్, కరుణాకర్, ఎంఎస్ఎఫ్, ఎంఈఎఫ్ సంఘం నాయకులు రమేష్, నవీన్, మల్లేష్, సుధాకర్ పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి



మల్లారెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

రామన్నపేట : వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానని వలిగొండ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మెన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి అన్నారు. గురువారం మార్కెట్ వైస్ చైర్మన్‌గా ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనను సన్మానించారు. సన్మానించిన వారిలో పీసీసీ అధికారి ప్రతినిధి మేడి రవిచంద్ర, నాయకులు పున్న రమేష్, గంగుల వెంకటరాజిరెడ్డి, బత్తుల క్రిష్ణ, గుత్తా నర్సిరెడ్డి, ఎండీ రెహాన్, వనం చంద్రశేఖర్, గోదాసు పృథ్వీరాజ్, జమీరొద్దిన్, ఎండీ అక్రం, పిట్ట వెంకట్‌రెడ్డి, బత్తుల నవీన్‌కుమార్, నల్ల వెంకట్‌రెడ్డి, ఎండీ నాజర్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మోత్కూరు : గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్‌ను గురువారం సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, పట్టణ కార్యదర్శి పులకరం మల్లేష్, మోత్కూరు గీత సొసైటీ అధ్యక్షుడు బీసు సత్తయ్య, గీత పనివారల సంఘం మండల అధ్యక్షులు బత్తిని శ్రీనివాసులు, కార్యదర్శి ఎడ్ల నరేష్, ప్రతినిధులు మొదెల్ల కృష్ణ, బైరు భిక్షం, రామచంద్రు, మరాటి నర్సింహ, అన్నెపు హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి పనులు పూర్తి చేయాలి

రాజాపేట : మండలంలోని రేణికుంట, బేగంపేట గ్రామాల మధ్య గల వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను పూర్తి చేయాలని మాజీ ఉప సర్పంచ్ బూర్గు శేఖర్‌రెడ్డి, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు ఐరేని శ్రీధర్ అన్నారు. గురువారం బీజేపీ ఆధ్వర్యంలో బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు రేగొండ మధు, బొడ్డు బాల్లు, నాగార్జున, బండి సిద్దులు, కొండల్‌రెడ్డి, బింగి సితారాములు, గొడ మధు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

రామన్నపేట : స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఎం సత్తా చాటాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు మేక అశోక్‌రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య అన్నారు. గురువారం రామన్నపేటలో నిర్వహించిన పార్టీ ఎన్నికల వర్క్‌షాప్‌లో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి జెల్లెల బొడ్డుపల్లి వెంకటేశం, ఉపేందర్, బల్గూరి అంజయ్య, బోయిని ఆనంద్, గన్నెబోయిన విజయభాస్కర్, బాలరాజు, వేముల సైదులు, ఆవనగంటి నాగేష్ పాల్గొన్నారు.

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి



భువనగిరి : నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



భూదాన్ పోచంపల్లి : నేతాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న యువజన సంఘం నాయకులు



చౌటుప్పల్ : లక్కారంలో నేతాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యువకులు

భువనగిరి : పట్టణ కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోష్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నర్ల నర్సింగ్‌రావు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, సీనియర్ నాయకులు సుర్వి శ్రీనివాస్,జిల్లా కో ఆప్షన్ సభ్యులు భిక్షపతి, పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం, నాయకులు పట్నం కపిల్, శ్రీశైలం, యాట వెంకట్, సంతోష్, రాజేష్, నర్సింహ రావు,ఉషాకిరణ్, మల్లికార్జున్, నాగరాజు, సాయి పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయంలో..

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని పరీక్ష పే చర్చ-2025లో భాగంగా పట్టణ శివారులోని కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులకు ఇంటర్ స్కూల్ క్విజ్ కాంపిటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్విజ్‌పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎడ్యుకేషన్ ప్రొగ్రాం కో ఆర్డినేటర్ లింగారెడ్డి, ప్రిన్సిపల్ చంద్రమౌళి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం లో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతిని నేతాజీ ఆర్మీ క్రికెట్ జట్టు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఇటీవల తాము క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుచుకున్న రూ. 40వేల నగదును గ్రామాభివృద్ధికి ఇస్తామని ఫ్రాంచైజర్ అంతటి లోకేష్ ప్రకటించారు. కార్యక్రమంలో కానుగు శివకుమార్, శంకర్, పాశం శ్రీకాంత్, ఉయ్యాల ఉదయ్, సాయి, నారి మణిదీప్, కొండపల్లి శివ, నరేష్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: మండలంలోని దండు మల్కాపురం గ్రామంలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం నేతాజీ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు దేవ శ్యాంసుందర్, పబ్బు రాజుగౌడ్, మల్కాజిగిరి బాబు, బొంతల ఓంప్రకాష్, తుంగ నర్సిరెడ్డి, మహేష్,ఎర్రయ్య, యాదగిరి, హరిప్రసాద్, పటేల్ వెంకట్‌రెడ్డి, రాజేష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్షుడు పి. శ్యంతన్‌రాజు, ప్రధాన కార్యదర్శి ఎ. మురళీకృష్ణ, అఖిల పక్ష నాయకులు యాస లక్ష్మారెడ్డి, జన్నాయికోడె నగేష్, యాస కవిత, రచ్చ గోవర్ధన్, గజరాజు కాశీనాథ్, పోతగాని మల్లేశం గౌడ్, భాస్కర్, బూడిద శేఖర్, శంకర్ పాల్గొన్నారు.

నేతాజీ ఆశయసాధనకు కృషిచేయాలి

రామన్నపేట : నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, పార్టీ మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి నాయకులు వనం అంజయ్య, రాపోలు స్వామి, ధర్మరాజు, సత్తయ్య, బట్టె రమేష్, మల్లిఖార్జునాచారి, లింగస్వామి, బెజ్జంకి శివకుమార్, దావనూరి అజయ్, రేపాక లింగస్వామి, సంతోష్, సైదులు, గణేష్ మేడి పురుషోత్తం పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో ..

సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మేక అశోక్‌రెడ్డి, జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, నాగటి ఉపేందర్, కందుల హన్మంత్, కల్లూరి నాగేష్, ఆవనగంటి నాగేష్, మెట్టు శ్రవన్, జంపాల అండాలు, నీల ఐలయ్య, తొర్లపల్లి జితేందర్ ఆవనగంటి స్వామి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ ఆస్పత్రి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు తడక వెంకటేశ్వర్లు, అధ్యక్షుడు గునిగంటి రమేష్, ప్రధానకార్యదర్శి శెట్టి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సాహేశ్‌కుమార్, వేముల పాండు, కుడికాల రాంనర్సింహ, కోశాధికారి వంగూరి రాజు, ఏలే హరిశంకర్, శెట్టి నాగరాజు, మన్నం ప్రసాద్, కొండ భాస్కర్, చెరుకు ఆనంద్, వంగూరి పాండు, గునిగంటి వెంకటేశ్, పండగ ప్రభు, ముప్పిడి శ్రీనివాస్, చెరుకు నవీన్, వంగూరి శేఖర్, కీర్తి సంజీవ, తన్నీరు ధీరజ్, సుభాష్‌గౌడ్, కీర్తి భాస్కర్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు మండల కేంద్రంలో బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్, వడ్డెమాన్ నరేందర్, బడుగు జాహంగీర్, కమిటికారి కృష్ణ, పులిపలుపుల మహేష్, కంతుల శంకర్, చిలువేరు నరసింహా రెడ్డి, వడ్డెమాన్ కిషన్, క్లెంరాజు, ఐలి సందీప్, బోడపట్ల రాజశేఖర్, ఎగ్గిడి సంపత్, రాజు, రమేష్ పగడాల శ్రీనివాస్, కటకం వెంకటేష్, నరసింహులు, స్వామి పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి కళాశాల ప్రిన్సిపాల్ సోమసాని సురేందర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్, మండల అధ్యక్షుడు మేకల రమేష్, శంకర్, గజ్జల రాజు, బిల్లకుదురు సోమయ్య, కుమ్మరి లక్ష్మణ్, జెన్న సిద్దులు, దిడ్డి సత్యనారాయణ, అనిల్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బచ్చనగోని గాలయ్య, పల్లె మల్లారెడ్డి, మల్లయ్య, రాములు, యాదయ్య, యాదగిరి,రాములు, ముత్తయ్య పాల్గొన్నారు.

సైకిళ్లు, కుట్టు మిషన్లు పంపిణీ

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలోని 4వ వార్డులో రోటరీ క్లబ్, వార్డు కౌన్సిలర్ సీస విజయలక్ష్మీ కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం పలువురు విద్యార్థినులకు సైకిళ్లు, పేద మహిళలకు కుట్టు మిషన్లను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రమేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, కౌన్సిలర్ సీస విజయలక్ష్మీ కృష్ణగౌడ్, రోటరీ క్లబ్ అధ్యక్షుడు దీకొండ వెంకటేష్, కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్, కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్, రోటరీ క్లబ్ ప్రతినిధులు కై రంకొండ సుధీర్, బెలిదె అశోక్, కసావు శ్రీనివాస్‌గౌడ్, ఉస్మాన్ షరీఫ్, రజిత, రచ్చ బాలమణి, కానుగంటి బాలమణి పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

రామన్నపేట : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. మండలంలోని పల్లివాడ గ్రామంలో బుధవారం రాత్రి జరిగిన ప్రజా నాట్య మండలి జిల్లా స్థాయి శిక్షణ తరగతుల ముగింపు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పథకాల లబ్దిదారుల ఎంపికలో అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం, పావురాల మత్స్యగిరి, జెల్లెల పెంటయ్య, వెంకటేశం, కల్లూరి నాగేష్, అవ్వారు గోవర్ధన్, శివ, ఈర్లపల్లి ముత్యాలు, హన్మంత్, కల్లూరి సైదమ్మ పాల్గొన్నారు.

ఒంటి కాలుపై నిలబడి నిరసన

రాజాపేట : రాజాపేట మండలానికి సాగు జలాలను అందించాని డిమాండ్ చేస్తూ సాగు జలాల సాధన జేఏసీ నాయకులు గురువారం ఒంటికాలుపై నిలబడి తమ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు, రైతులు గుంటి బీరప్ప, గొడుగు బాలయ్య, మహేందర్‌రెడ్డి, బోనాల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడా రంగంలో రాణించాలి : ఎమ్మెల్యే



కర పత్రాలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సామేల్

మోత్కూరు : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, ఎంఈవో టి.గోపాల్‌రెడ్డి, నాయకులు లక్ష్మినర్సింహ్మరెడ్డి, అవిలుమల్లు, నాగార్జున్ రెడ్డి, బయ్యని రాజు పాల్గొన్నారు.

క్రీడలకు అధిక ప్రాధాన్యం

క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మోత్కూరులో వచ్చే నెల 8, 9, 10 తేదీల్లో నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర స్థాయి క్రీడా సాంస్కృతికోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి వాలీబాల్, కబడ్డీ, స్త్రీలు, పురుషులు, షెటిల్, ఓపెన్ టూ ఆల్ ఉమ్మడి జిల్లా స్థాయి సాంస్కృతిక కార్యక్రమాలకు పెద్ద ఎత్తున క్రీడాకారులు తరలి రావాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, ఎంఈఓ తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహ్మరెడ్డి, ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, మాజీ ఎంపీటీసీ ముద్దం జయశ్రీ, కురుమిల్ల ప్రమీల, అవిలు మల్లు, బయ్యని రాజు, బద్దం నాగార్జున్‌రెడ్డి, రాచకొండ బాలరాజు, బుర్ర శ్రీను, మందుల సురేష్, మెంట నగేష్, మెంట సురేష్, కూరెళ్ల శ్రీరాములు, పాఠశాలల కరస్పాండెంట్లు రవీందర్‌రెడ్డి, మ రియన్న, సత్యనాథ్, రాజిరెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా



ఓపెన్ జిమ్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో నిర్మించ తలపెట్టిన సీసీరోడ్లు, ఓపెన్ జిమ్ నిర్మాణ పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ప్రజలు ఓపెన్ జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, కౌన్సిలర్ సీస విజయలక్ష్మీ కృష్ణగౌడ్, కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి, యాదాద్రి వాకర్స్ అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీసభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లారీ యజమానుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ఆలేరురూరల్ : లారీ యజమానుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆలేరు లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు గురువారం పట్టణ కేంద్రంలో జరిగిన రోడ్డు భద్రతా వారోత్సవాల్లో పాల్గొన్న జిల్లా రవాణాశాఖ అధికారి సాయికృష్ణకు వినతిపత్రం అందజేశారు. వాహనాల ఫిట్‌నెస్ టెస్టు కోసం చౌటుప్పల్ మండలంలోని మాల్కాపురం వెళ్లి రావడానికి ఒక్కో లారీకి రూ.10వేలు ఖర్చవుతుందని తెలిపారు. వాహనాల ఫిట్‌నెస్ టెస్టు సెంటర్‌ను భువనగిరి జిల్లాకు మార్చాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆలేరు లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ ఒలీమియా, పత్తి వెంకటేష్, రవి పాల్గొన్నారు.

డప్పు ప్రదర్శనను విజయవంతం చేయాలి

ఆత్మకూరు(ఎం): ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27న భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న వేయి గొంతుకలు.. లక్ష డప్పులు సన్నాహక ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి అన్నా రు. మండలంలోని పల్లెపహాడ్ గ్రామంలో గురువారం ప్రదర్శనను విజయవంతం చేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డప్పు ప్రదర్శనకు మందకృష్ణ మాదిగ హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మందుల లింగస్వామి, భిక్షపతి, జీడీ ఎలందర్, మధు, కిష్టయ్య, చంద్రయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బ్లాక్ లెవల్ క్రీడా పోటీలు ప్రారంభం

భువనగిరి : పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో గురువారం నెహ్రూ యువ కేంద్రం సౌజన్యంతో నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్లాక్ లేవల్ క్రీడా పోటీలను గురువారం యూత్ అధ్యక్షుడు సరగడ కరుణ్ ప్రారంభించారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

కలెక్టర్‌కు వినతి

రాజాపేట: ఇంటి నిర్మాణం కోసం అనుమతులు ఇవ్వాలని కోరుతూ మండలంలోని జాల గ్రామానికి చెందిన మొగిలి చంద్రయ్య, కిష్టయ్యలు గురువారం కలెక్టర్ హనుమంత రావును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. జాల గ్రామంలో పంచాయతీ రికార్డుల ప్రకారం తమకు ఉన్న ఇంటి స్థలంలో ఇంటి నిర్మాణం అనుమతి కోసం దరఖా స్తు చేసుకుంటే అనుమతి ఇవ్వడం లేదని వినతిపత్రంలో పేర్కొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెళ్ల గ్రామంలో గురువారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కృష్ణయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు భూములు కాపాడాలి

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణంలో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న వక్ఫ్‌బోర్డు భూములను కాపాడాలని కోరుతూ వక్ఫ్‌బోర్డు మాజీ సభ్యులు మహ్మద్ షరీఫ్ గురువారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. పట్టణంలో ఉన్న దర్గా, మజీద్, భూములు కొంత మంది ఆక్రమించుకుని భవనాలు నిర్మాణం చేస్తున్నారని వారిపై చర్య తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.

బీఆర్ఎస్ నాయకుల అరెస్టు

భువనగిరిటౌన్ : పట్టణంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు పర్యటన నేపథ్యంలో గురువారం పలువురు బీఆర్ఎస్ నాయకులు పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయినవారిలో బీఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, పెంట నితీష్, సిరిపంగ సుభాష్, నాగారం సూరజ్, పల్లపు రాజు తదితరులు ఉన్నారు.

పవర్‌లూమ్స్ నడిపేందుకు అనుమతి ఇవ్వాలని వినతి

భువనగిరిటౌన్ : పట్టణంలోని అర్బన్‌కాలనీలో చేనేత పవర్ లూమ్స్‌ను నడిపేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ చేనేత కార్మికులు మేరుగు లక్ష్మీనారాయణ చేనేత జోలి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. కాలనీలో పవర్‌లూమ్స్ నడవనివ్వడం లేదన్నారు.ప స్థానిక అధికారులకు పట్టించుకోవడం లేదని వెంటనే పవర్‌లూమ్స్ నడిపేందుకు అనుమతి ఇచ్చే విధంగా చూడాలని వినతిపత్రంలో కోరారు.

పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని

మోత్కూరు : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూరు కేంద్రంలో గురువారం ఉపాధ్యాయ అధ్యాపకులను కలిసి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాగర్, మురళీ తదతరులు ఉన్నారు.

పారదర్శకంగా సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



బొమ్మలరామారం : నాగినేనిపల్లి గ్రామసభలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



సంస్థాన్ నారాయణపురం గ్రామ సభలో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతరావు

బొమ్మలరామారం : ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపడుతున్నామని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని నాగినేనిపల్లి, రామలింగంపల్లి, తూంకుంట, చౌదర్‌పల్లి, తిమ్మాపూర్, కంచల్ తండా, సోలిపేట్, మాచన్‌పల్లి గ్రామాల్లో గురువారం గ్రామ సభలు నిర్వహించారు. నాగినేనిపల్లి జరిగిన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులుండి పరిశీలన జాబితాలో పేర్లు రాని వారు గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డీఆర్‌డీవో నాగిరెడ్డి,మండల నోడల్ అధికారి జ్యోతి కుమార్, ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్, నాయకులు రామిడి జంగారెడ్డి, ఆంజనేయులు, ఫక్కీరు రాజేందర్ రెడ్డి, బీరప్ప, వెంకటేష్, షానూర్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

యాదగిరిగుట్ట: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని 7, 8వార్డులో గురువారం నిర్వహించిన వార్డు సభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియన్నారు. రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, కమిషనర్ అజయ్ కుమార్‌రెడ్డి, ముక్కెర్ల మల్లేషం, పెంటయ్య పాల్గొన్నారు.

మోటకొండూర్: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని చాడ గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ ఐనాల చైతన్య రెడ్డి, పచ్చిమట్ల మదార్‌గౌడ్, ఝిల్లంల సంజీవరెడ్డి, ఎంపీడీఓ ఇందిర, గంగపురం మల్లేష్, రమాదేవి, ఆకుల శ్రీనివాస్ పాల్గొన్నారు. మండల తహసీల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ వీరారెడ్డి తనిఖీ చేశారు. ప్రజాపాలన దరఖాస్తులు, లబ్ధిదారుల ఎంపిక వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీటీ జయమ్మ, సీనియర్ అసిస్టెంట్ ప్రదీప్, రమాదేవి, రామారావు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : కలెక్టర్

సంస్థాన్ నారాయణపురం: అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయిని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మండల కేంద్రంలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పథకాల లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి జయశ్రీ, ఎంపీడీఓ ప్రమోద్ కుమార్, ఏఓ వర్షితారెడ్డి, ఏపీఓ ప్రశాంతి, ఎంపీఎం యాదయ్య, కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మూడో రోజు కొనసాగిన గ్రామ సభలు

భువనగిరి : మండలంలోని తుక్కాపురం, చందుపట్ల, కేసారం, నాగిరెడ్డిపల్లి, హన్మాపూర్, రెడ్డినాయక్ తండా, బీఎన్ తిమ్మాపురం, గంగసానిపల్లి గ్రామాల్లో గురువారం గ్రామ సభలు నిర్వహించారు. తుక్కాపురం లో పథకాల లబ్దిదారుల ఎంపిక సక్రమంగా లేదని అధికారులను నిలదీశారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ మధ్య వాగ్వాదం జరిగింది. నాగిరెడ్డిపల్లి, చందుపట్ల గ్రామస్తులు అధికారులను నిలదీశారు.

మున్సిపాలిటీ పరిధిలో..

భువనగిరిటౌన్ : ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం చేపట్టిన వార్డు సభలు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులో గురువారం కొనసాగాయి. జాబితాలో పేర్లు లేని వారి నుంచి హెల్ప్‌డెస్క్ ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరించారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మాసాయిపేట, మల్లాపురం, సైదాపురం, కాచారం, గౌరాయపల్లి గ్రామాల్లో గురువారం గ్రామ సభలు నిర్వహించారు. పలు గ్రామాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదాలు జరిగాయి. మాసాయిపేట గ్రామంలో కాంగ్రెస్ నాయకులకు మాత్రమే పథకాల జాబితాలో పేర్లను చేర్చారని అధికారులను బీఆర్ఎస్ జిల్లా నాయకులు వంటేరు సురేష్ రెడ్డి నిలదీశారు. మల్లాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లిస్టులో ఉన్న వారందరికీ వెంటనే ఇళ్లు ప్రకటించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య పట్టుబట్టారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ నవీన్‌కుమార్, ఎంపీఓ సలీం, డీటీ నర్సింహారావు, ఏఓ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని కొండమడుగు, బీబీనగర్, వెంకిర్యాల,బ్రాహ్మణపల్లి, మహాదేవ్‌పురం, పల్లెగూడెం, జియాపల్లి, గొల్లగూడెం గ్రామాల్లో గురవారం గ్రామ సభలను నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రత్యేకాధికాధికారి సుభాషిణి, తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని 10వ వార్డులో గురువారం జరిగిన ప్రజాపాలన వార్డు సభలో అదనపు కలెక్టర్ గంగాధర్ పాల్గొన్నారు. అదేవిధంగా 3, 17, 19 వార్డులో వార్డుసభలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ కె.నర్సింహా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు బండమీది మల్లేష్, బొడిగె అరుణబాలకృష్ణ, గోపగోని లక్ష్మణ్ తదితరులు తదితరులు ఉన్నారు.

చౌటుప్పల్ రూరల్: మండలంలోని ఆరెగూడెం, అంకిరెడ్డిగూడెం, ఎస్.లింగోటం, పీపల్‌పహాడ్ , మందోళ్లగూడెం, ఎల్లగిరి, చిన్నకొండూర్ గ్రామాల్లో గురువారం గ్రామసభలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో చౌటుప్పల్ ఆర్డీఓ వి.శేఖర్ రెడ్డి, ఎంపీడీఓ సందీప్‌కుమార్, ఎంపీఓ ఉట్కూరి అంజిరెడ్డి ప్రత్యేకాధికారులు ఎస్.శేఖర్, విశాల్‌రెడ్డి, శ్రీనివాస్, పృథ్వీరాజ్, దీప పాల్గొన్నారు.

రామన్నపేట : ప్రజాపాలన గ్రామసభల్లో ఇచ్చిన దరఖాస్తులను సైతం లబిబ్ధిదారుల ఎంపిక సమయంలో పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. గురువారం సిరిపురం గ్రామంలో జరిగిన గ్రామసభను ఆయన సందర్శించారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఆయనవెంట ప్రత్యేక అధికారి బోయ గాలయ్య, ఆర్ఐ శోభారాణి, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఎం.జ్యోతి పాల్గొన్నారు. కొమ్మాయిగూడెం, కక్కిరేణి, మునిపంపుల, సర్నేనిగూడెం, తుర్కపల్లి, సూరారం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్, రవూఫ్‌అలీ, ఆశీష్ రాఘవ, ఎజాజ్ అలీఖాన్ ఎంపీఓ వెంకన్న పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంతో పాటు కంచనపల్లి, కొండంపేట ,కోటమర్తి, లక్ష్మీదేవికాల్వ గ్రామాల్లో గురువారం ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించారు. జాబితాలో తమ పేర్లు లేవని పలువురు అధికారులను నిలదీశారు. గ్రామ సభల్లో ఎంపీడీఓ శంకరయ్య, మండల స్పెషల్ అధికారి కృష్ణ, ఎంపీడీఓ శంకరయ్య, ఏఓ పాండురంగాచారి, ఎంఈఓ సబితా, ఎస్ఐ నాగారాజు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని రహీంఖాన్‌పేట, తిమ్మాపురం, కప్రాయపల్లి, పుల్లాయిగూడెం గ్రామాల్లో గురువారం గ్రామ సభలను నిర్వహించారు. గ్రామ సభల్లో మండల ప్రత్యేక అధికారి రాజారామ్, ఎంపీడీఓ రాములు నాయక్, తహసీల్దార్ రవికుమార్, డీటీ షఫీయోద్దీన్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని గుండ్లగూడెం, గొలనుకొండ, సాయిగుడెం, బైరామ్‌నగర్ గ్రామాల్లో గురువారం గ్రామ సభలు నిర్వహించారు. సాయిగెడెంలో బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి గోపాల్, తహసీల్దార్ అంజిరెడ్డి, ఎంపీడీఓ సత్యాంజనేయప్రసాద్ పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని రఘునాథపురం, బొందుగుల, పాముకుంట గ్రామాల్లో గురువారం ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. బొందుగుల, రఘునాథపురం గ్రామాల్లో లబ్దిదారులు ఎంపిక పై పలువురు అభ్యంతరం వ్యక్తం చేశారు. సమావేశాల్లో మండల ప్రత్యేకాధికారి శ్యాంసుందర్, ఎంపీడీఓ నాగవేణి, ఎంపీఓ కృష్ణ పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని పనకబండ గ్రామంలో గురువారం ప్రజా పాలన గ్రామ సభ నిర్వహించారు. ఆర్థికంగా ఉన్న వారినే అర్హుల జాబితాలో చేర్చారని మాజీ సర్పంచ్ బత్తిని తిరుమలేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్ ఆరోపించారు. గ్రామ సభలో తహసీల్దార్ డి.రాంప్రసాద్, ఏఓ వడ్డేమాన్ కీర్తి, పంచాయతీ కార్యదర్శి శోభన్ పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని పాడిచేడు, సదర్శాపురం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పంచాయతీరాజ్ డిప్యూటీ ఈఈ మంగులాల్, వెటర్నరీ ఏడీ మోతిలాల్, ఎంపీఓ పైళ్ల జనార్ధన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు క్రాంతికుమార్, లోడె రమేష్, ఏఈఓలు వేణు, అశోక్ పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 2వవార్డు, 7వ వార్డు, 11వ వార్డులో ప్రజాపాలన గ్రామ సభలు అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, కమిషనర్ సి.శ్రీకాంత్, క్లస్టర్ ఆఫీసర్లు ప్రభాకర్, కిరణ్, శ్రవణ్, పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని వస్తాకొండూర్, పెద్దపడిశాల, నూనెగూడెం గ్రామాల్లో గురువారం గ్రామ సభలు నిర్వహించారు. గ్రామ సభల్లో తహసీల్దార్ జలకుమారి, ఏఈవో ఆనంద్, పరమేశ్వర్, డాక్టర్ యాకూబ్ పాల్గొన్నారు.

వైద్యశిబిరం ఏర్పాటు అభినందనీయం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ ప్రజల కోసం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం కాంగ్రెస్ జిల్లా నాయకుడు తడక వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణ కేంద్రంలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ప్రగ్నా, లాలిత్యం పిల్లల ఆస్పత్రి సంయుక్త సౌజన్యంతో గురువారం ఉచిత మెగా హెల్త్‌క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు గునిగంటి రమేశ్‌గౌడ్, ప్రధానకార్యదర్శి శెట్టి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు డబ్బీకార్ సాహేశ్, వేముల పాండు, మక్తాల వెంకటేశం, తడక గౌరీశంకర్, వంగూరి పాండు, గునిగంటి వెంకటేష్, బోడ సత్యనారాయణ, కీర్తి భాస్కర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న పల్లె మధుకృష్ణ

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పల్లె మధుకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో గురువారం జరిగిన ఎస్ఎఫ్ఐ 24వ మండల మహాసభ నిర్వహించారు. మహా సభలో బర్రె రాజు, పల్లె శివకుమార్, సైదులు, తడక మోహన్, లక్ష్మీపతి, నరేష్, శ్రీనివాస్, ప్రకాష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

భువనగిరి : మహాత్మాగాంధీ యూనివర్శిటీ ఇటీవల ప్రకటించిన డిగ్రీ మొదటి, మూడు, ఐదవ సెమిస్టర్ ఫలితాల్లో పట్టణంలోని జాగృతి డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు నక్కల వర్ష, కుసుమ, మట్ట మనీష 10జీపీఏ సాధించి ప్రతిభ చాటారు. గురువారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ బి స్యూనారాయణరెడ్డి ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మణిపాల్‌రెడ్డి, అకాడమిక్ కో ఆర్డినేటర్ సీహెచ్ నవీన్‌కుమార్, అధ్యాపకులు బాలేశ్వర్, ఎల్మారెడ్డి, వెంకటరమణ, వెంకటేష్, వేణురెడ్డి, బసవరాజు, ఉపేందర్‌రెడ్డి, సాయిరాం, సుదాకిషోర్, జ్యోతి, శ్రావణి, శిరీష,శైలేష్, రాజు,నవీన్, సోని తదితరులు పాల్గొన్నారు.